విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శుక్రవారం 25 అక్టోబర్ 2024 పేజీలు :5 వెల : 2.00

## తెలంగాణలో ఐదు క్యాన్సర్ ట్రీట్ మెంట్ సెంటర్లు




**మన వార్త** హైదరాబాద్ లోని ఏంఎంజే ఆసుపత్రిని హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు, రాష్ట్రంలో స్వాగతం ఐదు క్యాన్సర్ ట్రీట్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మెదక్ పట్టణంలో కొత్తగా ఏర్పాటైన గవర్నమెంట్ మెడికల్ కాలేజీని జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు.అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో డయాబెటిస్, క్యా న్సర్, బీపీ, హార్ట్ ఎటాక్ సమస్యలు బాగా పె రుగుతున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయా వ్యాధులపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేగాక ప్రజల సౌకర్యార్థం మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ లను అందు బాటులోకి తీసుకు రానున్నట్టు తెలిపారు. నేషనల్ హైవే ల మీద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అం దించేందుకు 74 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

## తీవ్ర జ్వరంతో బస్సులోనే మహిళ మృతి



**మన వార్త** కమలాపూర్ జ్వరంతో బాధపడుతున్న మహిళ ఆస్పత్రికి వెళ్లి తిరిగి వస్తూ బస్సులోనే ప్రాణాలు వదిలిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% గ్రామానికి చెందిన అంకిళ్ళ కవిత (36) నాలుగు రోజులుగా జ్వరంతో బాధ పడుతుండడంతో భర్త చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. తిరిగి ఆర్టీసీ బస్సులో ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి రాగానే భార్యను లేపడంతో ఎంతకీ లేవకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించుకొని భర్త కన్నీటి పర్యంతమయ్యాడు.

## కలెక్టరేట్‌లో ఏసీబీ రైడ్స్

### లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఈఈ




**మన వార్త** రాష్ట్రంలో యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగానే గురువారం (అక్టోబర్ 24) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్?లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.లంచం తీసుకుంటూ పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్ లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు. కాగా, రోడ్డు పనుల బిల్లు మంజూరు కోసం ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు ఈఈ దిలీప్. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు అవినీతి అధికారి భరతం పట్టేందుకు ఏసీబీ పక్కా వ్యూహం రచించింది. ప్లాన్?లో భాగంగా ఇవాళ కాంట్రాక్టర్ అధికారికి లంచం ఇస్తుండగా సడన్ ఎంట్రీ ఇచ్చిన ఏసీబీ అధికారులు.. రూ.20వేల లంచం తీసుకుంటుండగా దిలీప్?ను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ ముమ్మరంగా సోదాలు నిర్వహించింది.

## బాలిక చెంపపై కొట్టిన ట్యూషన్ టీచర్..బాలిక ప్రాణాలను ప్రమాదం..



**మన వార్త** 9 ఏళ్ల బాలిక అల్లరి చేస్తుందని ట్యూషన్ టీచర్ కొట్టడం, బాలిక ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టింది. మహారాష్ట్రలో ముంబైకి 58 కి.మీ దూరంలోని నల్లసోపరాలో ఈ ఘటన చోటు చేసుకుంది.బాలిక చెవి కింద టీచర్ రెండుసార్లు గట్టిగా చెంపదెబ్బ కొట్టడంతో బాలిక మెదడుకు తీవ్రగాయమైంది. ఈ సంఘటన అక్టోబర్ 05న జరిగింది. అప్పటి నుంచి విద్యార్థిని దీపిక ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతోంది.టీచర్ కొట్టిన వారం తర్వాత దీపిక ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. ఒక వారం తర్వాత ఆస్పత్రిలో చేర్చబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 20 ఏళ్ల ప్రైవేట్ ట్యూషన్ టీచర్ రత్న సింగ్, క్లాసులో అల్లరి చేస్తుందని బాలిక చెంపపై కొట్టాడు. చెంపపై దాడి చేయడంతో బాలిక చెవిపోగులు చెంపకు గుచ్చుకున్నాయని పోలీసులు తెలిపారు. తొమ్మిదేళ్ల చిన్నారి మెదడుకు తీవ్రగాయం కావడం, దవడలు-మెడలు బిగుసుకుపోవడం, ధనుర్వాతం(టెటానస్) ఇన్ఫెక్షన్‌తో బాలిక ముంబైలోని సోమయ్యం ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్‌లో చేరింది. గత 9 రోజులుగా బాలిక వెంటిలెటర్‌పై ఉంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. టీచర్‌కి నోటిసులిచ్చాం, విచారణ జరిపి, వైద్యులు అభిప్రాయం తీసుకుని చార్జిషీట్ దాఖలు చేస్తామని పోలీసులు చెప్పారు.

## అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..




**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ,ఫ్లాగ్ డే, కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా ఎస్పీ,ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసు చట్టాలు,కేసుల చెదన ,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాలు,డాగ్ ,బాంబ్ స్క్వాడ్,ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు నిబంధనలు,మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీం,భరోసా సెంటర్, సైబర్ నేరాలు,పోలీస్ శాఖలో ఉ పయోగిస్తూన్నా ఆయుధాలు,సాంకేతిక పరిజ్ఞానం,పోలీస్ స్టేషన్ పని తీరు, డయల్100 గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ ఈ రోజు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై,పోలీస్ శాఖ పనితీరు,వివిధ అంశాలపై విధ్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగహన పెంచుకోవాలని,విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి,అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏవిధంగా ఉపయోగపడుతుంది,పోలీస్ స్టేషన్ పని తీరు పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్,మధుకర్, ఆర్.ఎస్.ఐ సాయికిరణ్, సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దృష్టరాష్ట్ర పాలనలో రైతుల బతుకు అస్తవ్యస్తం



**తెలంగాణస్టేట్ఇన్చార్జి,భాస్కర్ చారి, అక్టోబర్24,(మనవార్త)** తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు సగానికి పైగా వ్యవసాయం పై ఆధారపడిన రైతులు గత భారస పాలనలో పడ్డ కష్టాలను తమ రాజకీయ పెట్టుబడిగా చేసుకొని రైతు రుణమాఫీ,ఎకరానికి 7500 రైతు పెట్టుబడి సహాయం వంటి వాటి విషయంలో పూర్తిగా విఫలం అయిన రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామన్న హామీ విషయంలో15 రోజుల కింద మొదలైన కొనుగులు సెంటర్లు రైతుల కష్టాలను రెట్టింపు చేశాయి. తప్పించి వారి కష్టార్జితానికి తగిన ప్రతిఫలం మాత్రం లభించడం లేదు అని,తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి వంటి వ్యవసాయం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకాని ప్రభుత్వం తప్పుకోవాలని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గురువారం ఘట్కేసర్ మండలం ఎదులాబాద్, మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సందర్శించి రైతులు పడుతున్న కష్టాలను విని బిజెపి పార్టీ తరపున పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## బాలికపై ఇన్‌స్పెక్టర్ అత్యాచార యత్నం



ఒంటరిగా ఉన్న బాలిక (16)తో అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు అత్యాచార యత్నానికి పాల్పడిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవికుమార్‌పై కాజీపేట ఠాణాలో మంగళవారం అర్ధరాత్రి కేసు నమోదైంది.పోలీసుల కథనం ప్రకారం.. రెండు వారాల కిందట మల్టీజోన్-1 ఐజీ కార్యాలయానికి సరెండర్ అయిన ఇన్‌స్పెక్టర్ ఎం.రవికుమార్ హనుమకొండలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. అదే అపార్ట్‌మెంటులోని మరో ఫ్లాట్‌లో ఓ బాలిక నివాసం ఉంటోంది. ఈ నెల 9న తల్లిదండ్రులు వ్యక్తిగత పనుల నిమిత్తం బయటికి వెళ్లగా బాలిక ఇంట్లో ఒంటరిగా ఉంది.ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్ ఆమెతో అసభ్యకరంగా మాట్లాడుతూ అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆయన్నుంచి తప్పించుకున్న బాలిక, విషయాన్ని తల్లికి చెప్పడంతో ఆమె కాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం పోలీసులు ఇన్‌స్పెక్టర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. రవికుమార్ గతంలో హనుమకొండ, మడికొండ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. మడికొండలో పనిచేస్తున్న సమయంలో విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే కారణంతో ఉన్నతాధికారులు ఆయన్ను జిల్లా హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు. తర్వాత వరంగల్ జిల్లా మామునూరు ఇన్‌స్పెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ పనిచేస్తుండగానే వివిధ వివాదాల నేపథ్యంలో ఆయన్ను రెండు వారాల కిందట ఐజీ కార్యాలయానికి సరెండర్ చేశారు.

## అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఆదివాసి నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 24 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలోనీ ఏడు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు రాకపోకలకు బ్రిడ్జి లేక తీవ్ర ఇబ్బందిగా ఉండటంతో ఆ సమస్యను ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లడం కొరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు,వారు ఎక్కడ కూడా ప్రభుత్వ ఆస్తులు గాని ప్రైవేటు ఆస్తులు గాని ధ్వంసం చేయలేదు,అలాంటి వారిపై కేసులు ఎలా పెడతారనీ,తక్షణమే కేసులు వెనక్కి తీసుకోవాలని,కేసులు పెట్టి భయపేడితే సమస్య పరిష్కారం కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుసున్న కూడా బ్రిడ్జి నిర్మించక పోవడం,ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి వెళ్ళాలన్న,108 అంబులెన్స్ వెళ్లేందుకు కూడా ఆ గ్రామాలకు దారి లేకపోయిందనీ,వారి సమస్య అధికారుల కళ్ళకు కనపడట్లేదా,ప్రభుత్వ అధికారులు మొద్దు నిద్ర వదిలి సమస్యను వెంటనే పరిష్కరించాలని తంబల్ల రవి డిమాండ్ చేశారు.

## పిఎంజిఎస్ వై నిధుల తో రోడ్డు పనులు ప్రారంభం



**జహీరాబాద్, అక్టోబర్ 23 (మన వార్త):** జహీరాబాద్ మండలం ఆనేగుంట గ్రామ రోడ్డు పనులను అధికారులు నాయకులు కలిసి ప్రారంభించారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజిఎస్ వై) పథకం ద్వారా నాలుగు కోట్ల ముప్పై ఒక లక్ష రూపాయలు గతంలోనే ఎమ్మెల్యే మానిక్ రావు చొరవతో, అప్పటి మంత్రి హరీష్ రావు మంజూరు చేయించినట్లు, రోడ్డు పనులకు ఎమ్మెల్యే అప్పుడే శంకుస్థాపన చేశారని బిఆర్ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు చేయ లేదని, నెల క్రితం కలెక్టర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజ నర్సింహ సమక్షంలో అనెగుంట రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే మాణిక్ రావు వత్తిడి చేయడంతో, రోడ్డు పనులు ప్రారంభించారని అన్నారు. రోడ్డు పనులను ప్రారంభించినందుకు అనేగుంట గ్రామ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కు, తట్టు నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఏఈ నవీన్ కుమార్, మాజీ సర్పంచులు హన్మన్న, జగదీష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపకులపతికి శుభాకాంక్షలు తెలిపిన బిఅర్ఎస్వి బృందం




**హన్మకొండఅక్టోబర్ 24(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):**కె.యు కాకతీయ విశ్వవిద్యాలయ నూతన ఉపకులపతిగా నియమితులైన ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వీసీ గారిని కోరడం జరిగింది. కె.యు బిఅర్ఎస్వి ఇంచార్జి జెట్టి రాజేందర్, అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ల ఆధ్వర్యంలో బృందంగా వీసి ని కలిశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు డా. పాలమకుల కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ డా. ఆరూరి రంజిత్, విద్యార్థి నాయకులు కందికొండ తిరుపతి, గొల్లపెల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, రత్నం అశోక్, రోహిత్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు..

## జోనల్ కమిషనర్ కలిసిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్...



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 24 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పోరేటర్ రాజ్ జితేందర్ నాథ్ జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్ కలిసి వివిధ కాలనీలలో అభివృద్ధి పనులు గురించి మాట్లాడారు. బాగా దెబ్బతిన్న రోడ్లు,శ్మశాన వాటికల మరమ్మతు పనులు,వాటర్ లాగింగ్ పాయింట్‌లు, లైబ్రరీ మరమ్మతు పనులు మరియు ఇతర అనేక సమస్యలను అభ్యర్థించారు. ఆయన సానుకూలంగా స్పందించి స్వయంగా సందర్శించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసిన ఆర్యవైశ్య మహాసభ నేతలు



**–ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం...**

**గజ్వేల్ అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డిని గురువారం గజ్వేల్ ఆర్యవైశ్య మహాసభ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన జగ్గయ్యగారి శేఖర్ గుప్త, గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం పట్టణ శివారులో నిర్మిస్తున్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం, శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా నర్సారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్మబద్ధమైన వ్యాపారాలు నిర్వహించే ఆర్యవైశ్యులు సామాజిక, సేవా కార్యక్రమాల్లో సైతం ముందుంటుంటడ హర్షనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్ గుప్త, మండల ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది భిక్షపతి గుప్త, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, మహాసభ నేతలు సూర ఆంజనేయులు గుప్త, మల్యాల భద్రయ్య గుప్త, అయితే సత్యం గుప్త, కొండపాక శ్రీనివాస్ గుప్త, తేరాల రాజు గుప్త, ఉమేష్ గుప్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యల ధర్నా.. భర్తల సస్పెన్షన్...



**అక్టోబర్ 24 (మన వార్తా ప్రతినిధి)** నల్లగొండ జిల్లాలో 12వ బెటాలియన్ లో పనిచేస్తున్న ఆరుగురు పోలీసులను బెటాలియన్ ఉన్నత అధికారి ఆఫీస్ కమాండింగ్ సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు.అయితే సస్పెండ్ చేయడానికి గల కారణం ఏంటని అడిగితే.. 'మీ భార్యలు ధర్నా చేశారు. అందుకే మిమ్మల్ని సస్పెండ్ చేస్తున్నాం' అని చెప్పారట.అసలేం జరిగిందంటే బెటాలియన్‌లో పనిచేస్తున్న వందల మంది పోలీసుల భార్యలు వారి భర్తలపై పనిభారం తగ్గించాలని, అర్డర్లి వ్యవస్థను రద్దు చేయాలని, కామన్ మెస్ తీసివేయాలని, రూల్ కాల్ వ్యవస్థను సివిల్ ఆర్ మాదిరిగానే పెట్టాలని, కొత్తగా వచ్చే రికార్డు పద్ధతి ఉపసంహరించుకోవాలని బెటాలియన్ కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.దీంతో పెద్ద ఎత్తున కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఆ కారణంగా సీరియస్ అయిన బెటాలియన్ ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం ఆరుగురు పోలీసుల మీద సస్పెన్షన్ వేటు వేశారు. అయితే అందులో ఒకరు ఆర్డర్ తీసుకోగా.. మిగిలిన ఐదుగురు మాత్రం తమ భార్యలు ధర్నా చేసి నిరసన తెలిపితే తమకు సస్పెన్షన్ అర్డర్లు ఇవ్వడం ఏమిటని అధికారుల నుండి ఆర్డర్ కాపీ తీసుకోలేదట. ఇంత మంది ధర్నా చేస్తే తమపై మాత్రమే కక్ష సాధింపు చర్యలు చేయడం ఏంటని నిలదీస్తున్నారట. మిగిలిన ఐదుగురిపై కూడా అధికారులు ఒత్తిడి తీసుకొని వచ్చి సస్పెండ్ ఆర్డర్ కాపీలు మంగళవారం రాత్రి వారికి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఆరుగురి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా మిగిలిన పోలీసులందరూ మూకుమ్మడిగా పోరాటానికి సిద్ధం అయ్యారని తెలుస్తోంది. సస్పెన్షన్‌కి గురి ఆయన పోలీసుల్లో రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్, వినోద్ కానిస్టేబుల్, సురేష్ కానిస్టేబుల్, నర్సింగ్ హెడ్ కానిస్టేబుల్, నాగరాజు కానిస్టేబుల్, అష్రఫ్ కానిస్టేబుల్ కు సస్పెన్షన్ ఆర్డర్ కాపీ ఇచ్చారు

## విద్యార్థుల స్కాలర్షిప్ డబ్బులు విడుదల చేయాలని ధర్నా



**జహీరాబాద్, అక్టోబర్ 24 (మన వార్త):** విద్యార్థుల స్కాలర్షిప్ డబ్బులు, ఫీ రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎబివిపి జహీరాబాద్ ఇన్చార్జి ప్రవీణ్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో, జాతీయ రహదారి 65 పై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండు వద్ద, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. విద్యార్థుల చదువుకు ఇచ్చే స్కాలర్షిప్ డబ్బులు ప్రభుత్వ భిక్ష కాదని, అది విద్యార్థుల హక్కని అన్నారు. ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల పట్ల చులకన భావన ప్రదర్శిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రోడ్డుపై వాహనాల రద్దీ పెరగడంతో పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ఎబివిపి నాయకులను స్టేషన్ కు తరలించి, విద్యార్థులను కళాశాల లకు పంపించారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు ప్రసాద్, రాజు, అనిల్, పవన్, అఖిల్, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి




**–ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 24 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తెలంగాణ రాష్ట్రములో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ను అమలు చేసి కార్మికులకు మేలు చెయ్యాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు ములకలపల్లి మండలం నర్సాపురం కోటమ్మ గుడి వద్ద జరిగిన హమాలీ కార్మిక సంఘము మండల 6 వ మహాసభ నకిరికంటి పుల్లారావు అధ్యకతన జరిగింది, ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న నరాటి మాట్లాడుతు హమాలీ కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని కష్టం మీద కుటుంబాలు ను పోసిస్తున్నారు అని ప్రభుత్వం ల నుండి రూపాయి కూడా ఆర్థికంగా సహాయం అందటం లేదు అని అన్నారు. హమాలీ కార్మికులు మూటలు మోసి 50 ఏళ్లకే వృద్ధులు అవుతున్నారు అని అనారోగ్యం బాధ పడుతున్నారు అని చిన్న వయసు లో మోకాళ్ళ నొప్పులు. నడుం నొప్పులు తో అలమటిస్తున్నారు అని తక్షణమే భవన నిర్మాణ కార్మికు చట్టం మాదిరిగా హమాలీ కార్మిక సంక్షేమ చట్టం అమలు కు కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం లు చొరవ చూపాలి అని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండి యూసుఫ్, వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి %ంఎ% జబ్బార్, నాయకులు నరాటి రమేష్, అనుముల సాయి, మిర్యాల వెంకన్న, నిమ్మల వెంకటేస్వర్లు, గద్దల రమేష్, ముళ్ళపూడి కేశవలు, వీరయ్య, రాంబాబు, రాచూరి రంగ, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థితిలో విద్యుత్ ట్రాన్స్ఫారం, వెంటనే తొలగించాలని వినతి



**–ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులదే బాధ్యత వేల్పుల భాస్కర్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి )** సుజాత నగర్ గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్లో ఇండ్ల మధ్యలో ఉన్న కరెంటు డి బి ని వెంటనే తొలగించాలని గురువారం నాడు స్థానిక కాలనీ వాసులతో కలిసి మాదిగ ఐక్యవేదిక నాయకులు విద్యుత్ శాఖ వారికి వినతి పత్రం అందజేశారు, అంబేద్కర్ నగర్ లో నివాస గృహాల మధ్య కరెంటు పోలుకు ప్రమాదకర కరెంటు ట్రాన్స్ఫారం ఉన్నదని, అది కూడా చాలా క్రిందకు అమర్చారని, అందువలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని ,అరచు ఆ ట్రాన్స్ఫారం షార్ట్ కు గురైనప్పుడల్లా నిప్పు రవ్వలు పడుతున్నాయని, చిన్నపిల్లలు ఎక్కువ ఉన్న ప్రాంతం అవటం వలన ఏం జరుగుతుందో అని తల్లిదండ్రులు పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని, "ఇట్టి విషయంపై గతంలో విద్యుత్ శాఖ వారికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా మారుస్తాం అంటూ జాప్యం చేస్తున్నారే తప్ప పరిష్కారం చూపటం లేదని" ప్రమాదకర స్థితిలో ఉన్న డి బి ని వెంటనే తొలగించి ఈ ప్రాంతవాసులని ప్రమాదం నుండి కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు " మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ స్పందిస్తూ , వినతి పత్రం ద్వారా సమస్యను నూతన బాధ్యతలు చేపట్టిన ఏఈ గారి దృష్టికి తీసుకువెళ్లాలని ,వారు పరిష్కరిస్తామని చెప్పారని, పరిష్కారం కాకపోతే ఇట్టి విషయం పై అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు ,ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు వేల్పుల రాజా ,దంసలపూడి గాంధీ,గుర్రం పవన్ , దంసలపూడి పుల్లయ్య ,కుక్క ముడి ప్రసాద్, హమీద్, గజ్జి మేకల రాములు, య్యద్ బాబు, సాత్విక్ ,మీరాభి, కృష్ణవేణి ,కోటేశ్వరి, షకీలా, రాజ్యలక్ష్మి అంజమ్మ, మెరిసి ,అమృత, ఉమా, తదితరులు పాల్గొన్నారులి

## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్..



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 24 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన133 డివిజన్ కార్పొరేటర్ జితేందర్ నాథ్ యెర్కల బస్తీ నుండి ఎంజి నగర్ వరకు 10 లక్షల వ్యయంతో 100 ఎం ఎం డ్రైనేజీ లైను,డ్రైనేజీ నీరు పొంగి ప్రవహిస్తుండడంతో. మైనంపల్లి హనుమంత్ రావు తో సమస్యను విన్నవించగా ఆయన వెంటనే ఎండి.వాటర్ బోర్డు హెచ్ఎం డబ్ల్యూఎస్ ఎస్ బి కి ఫోన్ చేసారు.పై పనులను మంజూరు చేసి టెండర్లు పిలిచారు. పై సమస్యపై మైనంపల్లికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బ్ల్యూఏ నరహరి, రాజయ్య, చెన్నయ్య, సత్యనారాయణ, నందు, నరేష్, గోనయ్య,కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, వెంకటేష్, సంపత్ యాదవ్, శశాంక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతిపిల్లకు చికిత్స చేపించిన ఈఓ కె.వినోద్ రెడ్డి



**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతి పిల్ల ప్రమాదానికి గురి అయి నడవలేని స్థితి ని గమనించిన, ఈఓ కె .వినోద్ రెడ్డి వెంటనే గోశాల లో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను పిలిపించి చికిత్స చేపించి మూగ జీవాల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 24 మన వార్తా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని ఆదర్శ్ నగర్ లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులను సందర్శించారు. మంజూరైన డ్రాయిన్ బాక్స్ స్థలాన్ని పరిశీలించారు. కాంట్రాక్టర్లతో వెంటనే పనులు ప్రారంభించి. ఆలస్యం కాకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈలు అభిషేక్,రామారావు,మల్లేష్ గౌడ్,ప్రేమ్ కుమార్,యాదగిరి గౌడ్,అమూల్,భాగ్య,బాలమణి ,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి మహాలక్ష్మిలకు వరం"కల్యాణ లక్ష్మి"పథకం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**నిజాంపేట్ అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మీ / షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 30 రోజుల హుండీ ఆదాయం..



**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న ఆలయ 30 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి,46లక్షల,16 వేల,253 రూపాయలు,1,46,16,253 రూపాయలు,బంగారం: 211 గ్రాముల 000 మిల్లి గ్రాములు,వెండి: 009 కిలోల 900 గ్రాములు,హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ రెడ్డి గారు, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ గారు, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు ఎంతో కీలకం



**నిజాంపేట్ , అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై, పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకుల తో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి అన్ని అన్నారు.అదేవిందంగ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు. .కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి అన్ని అన్నారు.అదేవిధంగా ప్రగతి నగర్ స్మశాన వాటికలో బోరెవెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఇంచార్జ్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరులో నూతన ఉపాధ్యాయులను సన్మానం...



**సైదాపూర్ అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆకునూరు ప్రాథమిక సంఘట పాఠశాల లో నూతనంగా ఉపాధ్యాయులుగా చేరిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి చిరంజీవి ఎస్జిటి కోనేటి అంజలి లను ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తో కలిసి సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మ%శీ%డ్ల భాస్కర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం అంతా సులభం కాదని రాత్రింబవళ్లు కష్టపడితేనే ఉద్యోగం సాధించారని అన్నారు. విద్యార్థులకు చక్కని విద్యా బోధన చేసి ఉపాధ్యాయ వృత్తిలో మంచి పేరు సంపాదించుకోవాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ బైరి సుధాకర్ గూడూరి రవీందర్ రెడ్డి హరియా తిప్పారపు నరేంద్ర ప్రసాద్ రొడ్డ సుజాత గిరిమల్ల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## -పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్...




**-చర్యలు తీసుకోవడంలో తూత్తు మంత్రం తుమ్మకాయ మంత్రం లా అధికారుల తీరు...**

**-స్కానింగ్ సెంటర్ లతో డాక్టర్లు కుమ్మక్కు అవుతున్నారని ప్రజల్లో తీవ్ర విమర్శలు...**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు వారి ప్రైవేట్ హాస్పటల్లో కి రిఫర్ చేస్తున్న వైనం...**

**అక్టోబర్ 24( మన వార్త )**నాగర్ కర్నూల్ జిల్లా డాక్టర్ అంటే ఒక దేవుడి తో సమానం కానీ ఆ వృత్తినే వ్యాపారంగా చేసుకొని లక్షల్లో బిల్లులు చేస్తున్న కొందరి డాక్టర్ల భాగవతం పేద ప్రజల జీవితాలతో ప్రైవేట్ హాస్పిటల్ లోనికొందరుడాక్టర్లుఆటలాడుతున్నారు.కల్వకుర్తిలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డు అల్పు లేకుండా పోయిందనీ అని ప్రజలుఆవేదనచెందుతున్నారు.ప్రైవేట్ హాస్పత్రిలోకి వెళితే పేషంట్ల జేబులకు చిల్లు పడటంతో పాటు వారు వేసే బిల్లులు చూస్తే గుండె జబ్బులు హార్ట్ ఎటాక్ వచ్చే విధంగా ఉంటాయి.హాస్పిటల్ లో చెల్లించే బిల్లుల కంటే బెడ్ చార్జీలే అధికంగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్ లపై విమర్శలు వస్తున్నాయి. ప్రజలు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లుగా కొనసాగుతూ ప్రజలకు వైద్యం అందించాల్సింది పోయి వారే పెద్ద పెద్ద కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్మించుకొని వారి ఆస్పత్రిలకు రోగులను రిఫర్ చేసుకుంటున్నారు.పేషెంట్ హాస్పిటల్ కు పేషంట్ పోయే విధంగా ఏదో ఒక రకంగా భయభ్రాంతులకు గురిచేసి వారి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.నెలకు ఒకసారి గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో చూపించుకోవడానికి వెళుతుంటారు. అదే అదునుగా భావించిన డాక్టర్లు ప్రెగ్నెన్సీ స్కానింగ్ ల పేరిట ప్రతినెల గర్భిణీ స్త్రీల నుండి ముక్కు పిండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. మినిమం ఒక గర్భిణీ స్త్రీ కి నెల ఖర్చు గతంలో వందలలో ఉండేది, ప్రస్తుత కాలంలో ఆ వందలు పోయి వేల దాకా వచ్చింది, ప్రతి నెల స్కానింగ్ పేరిట గర్భిణీ స్త్రీల నుండి 1000 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇదే కాక లేనిపోని రోగాలను సృష్టించి రోగులను ఆసుపత్రికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేసి రిఫర్ పేరిట కమిషన్లకు కక్కుర్తి పడి హైదరాబాదులోని ఆసుపత్రికి తరలిస్తున్నారు.ఒక ఎమ్మారై స్కానింగ్ కి స్కానింగ్ సెంటర్ కి డాక్టర్లు చీటీ రాస్తారు.అనంతరం స్కానింగ్ చేసిన తర్వాత ఒక పేషెంట్ నుండి 5000 రూపాయల నుండి పైగా వసూలు చేస్తారు, అందులో 60% కమిషన్ డాక్టర్ కి ముట్ట చెప్తారని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మామూలు రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ప్రజలు ఆవేదనవ్యక్తపరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్ లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలను గుర్తించి పట్టించుకోకపోవడం లేదన్నారు. కేవలం ఉన్నత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఆ పరిధిలో మాత్రమే తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కూడా అన్ని ఆసుపత్రుల్లో పూర్తి చేయకముందే నిలిపివేశారు.చాలా వరకు దొంగ చాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల వారుఊపిరిపీల్చుకుంటున్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నిబంధనలు పాటించని హాస్పిటల్ లను సీజ్ చేయాలని జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలు. వారి కుటుంబ సభ్యులు.ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యశాఖ అధికారులు చొరవ తీసుకొని ఇట్టి దోపిడీని ఆపాలని ఈ విధంగా దోపిడీకి పాల్పడుతున్న హాస్పిటల్ లపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని అధిక ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్న ఆసుపత్రులపై కూడా రహస్యంగా నిజ నిజాలు పరిశీలించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని నాగర్ కర్నూల్ జిల్లాప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి..



**-సీఐ రవి...**


**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని సిఐ రవి తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ వరంగంటి రవి స్థానిక పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పోలీసుల తోపాటు పలువురు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేశ రక్షణలో జవాన్లు మృతి చెందారని వారి త్యాగాలు వెలకట్టలేనివని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటారు, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు సైతం అర్పిస్తారు అని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను అర్పిస్తున్నారని తెలిపారు. అమరవీరుల స్మారకార్థం ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని చేసిన తక్కువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్యాలయంలో నాగుపాము హల్చల్..



**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం నాగుపాము హల్ చల్ చేసింది. కార్యలయంలోకి రావడంతో నాగుపాము రావడంతో సిబ్బంది రైతులు భయాందోళనకు గురయ్యారు.కార్యాలయ సిబ్బంది అయిన అప్పాల నాగరాజు పామును చాకచక్యంగా పట్టుకొని దూరప్రాంతంలో వదిలిపెట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# నిందితుడుని తక్షణమే ఊరి తియాలి




**-అధికారులకు, రాజకీయ నాయకులకు కనిపించడం లేదా.?**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అక్టోబర్ 24 మన వార్త ప్రతినిధి అంతోని :** బౌరంపేట్ గ్రామంలో అభం శుభం ఎరుగని 4సం"ల భవిష్య దళిత పసిబిడ్డ చిన్నారి పైన హత్యాచారం చేసిన యోగి అనే వాడిని తక్షణమే ఊరి తీయాలని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ దళం, జజ్జనక కళా మండలి, డిమాండ్ చేస్తున్నారు.ఆ పాపను విపరీతంగా కొట్టడం, ఆమె వంటి పై కొరకడం హీనతిహీనంగా పసి పాపను హింసించడం జరిగింది. చిన్నపిల్లలకు రక్షణ లేదని,రక్షణ కరువైపోయిందని అన్నారు.అధికారులకు,రాజకీయ నాయకులకు,కన్పించడం లేదా? అని అన్నారు. స్కూల్స్,కాలేజీలు, అనాధ శరణాలయాలు, హాస్టల్లు, ఇలా అన్ని చోట్లా హత్యాచారాలు జరుగుతునే ఉన్నాయి అని తీవ్రంగా విమర్శి%శీ%చారు.కావున మనమందరం ఇలాంటి సంఘటనలు మళ్ళి ఎవ్వరికి జరుగకుండ నిందితునిపై కట్టిన చర్యలు తీసుకోవాలనీ వాడిని ఉరిశిక్ష లేదా ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉన్న అన్ని సంఘాలు నిరసన కార్యక్రమాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.సి.యల్. యాదగిరి,అధ్యక్షులు,గద్దర్ అభిమానుల సంఘం.

# రాజన్న ఆలయంలో ఘనంగా ఎస్పీఎఫ్ డే వేడుకలు..



**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ,ఎస్పీఎఫ్,డే వేడుకలను ఘనంగా ఆ శాఖ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్ మాట్లాడుతూ 1990 సంవత్సరంలో అప్పటి మాజీ డిజిపి స్వరణజిత్ సేన్ ఎస్పీఎఫ్ ను స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థాపించి 34 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వేడుకలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, కానిస్టేబుళ్లు, రవి, అశోక్ రాజ్, రంజిత్, రాజు, సురేష్ లు ఉన్నారు.

# సాయినగర్ బాబా ఆలయం వద్ద వస్త్ర దానం



**వేములవాడ అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమంతో పాటు గురువారం సందర్భంగా నేడు సాయినగర్ సాయిబాబా ఆలయం వద్ద ట్రస్ట్ సభ్యులు బాయి సుమన్ శర్మ స్వాతి దంపతులు అందించిన చీరలు పేద మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలాస రాజేందర్ పశువుల శ్రీనివాస్ ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ బోనాల శివకుమార్ బొడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**జహీరాబాద్, అక్టోబర్ 24 ( మన వార్త):** అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ఝరాసంఘం పోలీసులు అరెస్టు చేసి, జహీరాబాద్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఝరాసంఘం పోలీస్ స్టేషన్ లో గ్రామీణ సిఐ జక్కుల హనుమంతు తెలిపిన వివరాల ప్రకారం ఝూరాసంఘం మండలం బర్దీపూర్ గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, టిఎస్ 13 ఈకె 1958 నంబరు గల షైన్ మోటారు సైకిల్ సీటు కవర్ లో సుమారు 1295 గ్రాముల ఎండు గంజాయి ని గమనించి, గంజాయి తరలిస్తున్న మ్యాతరి అనీల్ (26), తండ్రి కీ.శే. రత్నయ్య, బొప్పన్ పల్లి గ్రామం అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అక్రమ గంజాయిని, నిందితుడిని అదుపులోకి తీసుకున్న వారిలో ఎస్ఐ నరేష్, రెవెన్యూ సిబ్బంది, సంగారెడ్డి క్లూస్ టీమ్, పోలీస్ సిబ్బంది ఉన్నట్లు పేర్కొన్నారు.

# మా గోడు మా గూడు పట్టించుకోరా...



**-అధికారులు, నాయకుల పట్టింపు లేదు...**

**-ఇందిరమ్మ ఇండ్ల బాధితులు...**

**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** నిరుపేదలకు నివేషణ స్థలాలు అందించే లక్ష్యంతో 2006లో సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబర్ 275, 276, 278 నెంబర్లలో నివేశన స్థలాలు నిరుపేదలకు కేటాయించారు. అదే భూమిని తిరిగి మున్సిపల్ శాఖ డంపింగ్ యార్డ్ కు కేటాయించి చెత్తను డ%శీ%పు చేస్తున్నారు .విషయం తెలుసుకున్న బాధితులు డంపింగ్ యార్డు ను తొలగించాలని ఆరు నెలల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరుగుతూ అధికారులకు తమ గోడును వెల్లపుచ్చుకుంటున్నారు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షాన నిలుస్తుందని ఆశించారు.కానీ అధికారులు,నాయకులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని గోడు వెళ్లబోసుకుంటున్నారు. నోటికాడి కూడును లాక్కొని ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించగా మాకు ప్రభుత్వం కేటాయించింది మేము డంపింగ్ యార్డుకు వాడుకుంటున్నామని స్పష్టం చేసినట్టు వారు తెలిపారు.బాధితులు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డు ను తొలగించి బీసీ ఫ్లాట్ల విషయంలో తక్షణ న్యాయం చేయకుంటే పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, కడారి రాజు,రాజ్ మహ్మద్ ఎర్రోజు సరిత, మెరుగు కృష్ణవేణి, గూడెపు రామ, కమల, రాజ్యలక్ష్మి స్వరూప పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ..




**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ ,ఎస్ ఐ మారుతీ,పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల కు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ విద్యార్థుల కు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్,బ్లూ కోల్ట్, డయల్ 100,షీ టీం, భరోసా సెంటర్ గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్,పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

లోపలనే వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి, లేని యెడల షాప్ యజమానికి నోటీసులు ఇచ్చి చట్ట పరమయిన చర్యలు తేసుకోబడునని హెచ్చరించారు.ఇష్టానుసారంగా వాహనాలు నిలిపినా నిబంధనలను ఉల్లంగించినా చర్యలు తప్పవని వాహనదారులకు హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని సూచించారు. సిఐ తో పాటు ఎస్సై ఆరోగ్యం, సిబ్బంది వున్నారు.

# ఉద్యమకారుల ఫోరమ్ మీడియా అధికార ప్రతినిధిగా మధుకర్



**హసన్ పర్తిఅక్టోబర్ 24(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన రామంచ మధుకర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ బుదవారం మధుకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు.మధుకర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో హసన్ పర్తి మండలంలో చురుకుగా,క్రియాశీలకంగా పని చేశారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు తన వంతు సహకారాలు అందిస్తానని,తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ ,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చిలువేరు రమేష్,హసన్ పర్తి మండల అధ్యక్షుడు బుర్ర రవీందర్ గౌడ్, ఉద్యమకారులు అందరికీ మధుకర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి..



**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు...**

**కరీంనగర్ అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివంగత నేత జగపతి రావు గారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరారు.కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా తాము మీ ప్రతిపాదన తమరికి సమర్పిస్తున్నామని వివరించారు , వెలిచాల జగపతి రావు గారు, 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా, మరియు 1978 నుండి 1984 వరకు శాసనమండలి సభ్యులుగా పనిచేశారని తెలిపారు. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి మరోసారి శాసనసభ్యుడిగా పనిచేశారని వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఆయన్ను ప్రజాబంధుగా గౌరవించారని, పేదల కోసం నిరంతరం హరితపించిన మహా నేత జగపతిరావు అని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేని యోగ్యమైన ప్రదేశంలో కరీంనగర్ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన మహా నాయకులు జగపతిరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు ఉన్నారు.


# కెసిఆర్ కేటీఆర్ హరీష్ కవిత ప్రజాధనాన్ని లూటీ చేశారు



**హసన్ పర్తి అక్టోబర్24(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** తెలంగాణ రాష్ట్రము దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు కవిత వీరు తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ స్వాహా చేసిన టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంచేసిన లక్షల కోట్ల రూపాయలకు నేడు వడ్డీలు కట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉంది అని ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి స్వరూప అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ గతంలో మూసి ప్రక్షాళన చేస్తామని నిధులు దుర్వినియోగం చేసి స్వాహా చేసిన గనులు అలాగే మూసి ప్రక్షాళన పేరుతో ఇచ్చట చెప్పుకోదగ్గ టవర్ నిర్మాణం చేసి సింగపూర్ ను మరిపిస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి నిధులు స్వాహా చేసిన కేటీఆర్ హరీష్ రావు కెసిర్ మీరు మీ దుశ్చర్యలను ఇంకా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని విమర్శించారు.మూసి నది విషపూరితమైన రసాయనాలతోని దుర్వాసనతోనే అనేక రోగాలకు నిలయముగా ఉన్న తరుణంలో దీనిని ప్రక్షాళన చేసి అభివృద్ధిలో భాగంగా చూడటానికి సుందరంగా ప్రజల జీవనానికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా తీర్చడంలో భాగంగానే అందరికీ ఆరోగ్యాన్ని పెంచే విధంగా ఉత్తరకొరియా, దక్షిణ కొరియా సియోల్ దేశంలో చేసినటువంటి అభివృద్ధిని చూసి ఆ విధానాన్ని మన దగ్గర అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రావణ శాఖ బీసీ సంక్షేమ శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ అధికారులు, జర్నలిస్టులు వారి సూచనలు సలహాలతో సమావేశపూర్వకంగా పనులు వేగవంతం చేస్తుంటే ప్రజలను రెచ్చగొడుతూ ప్రభుత్వం చేసే పనులకు అడ్డతగులుతూ కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ మరియు ఈటల రాజేందర్ ఎంపీ విరు అభివృద్ధి నిరోధక చర్యలు మానుకోవాలని సూచన చేస్తూన్నం. .చట్టరీత్యా తీసుకుపోయే చర్యలకు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు పూర్తి బాధ్యత వహించాలి అని హెచ్చరిస్తున్నాం. అధికారం కోల్పోయిన నిస్పృహ నిస్సహాయత స్థితిలో ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో మీరున్నారు మీ సత్ప్రవర్తనను మార్చుకొని ప్రజాసంక్షేమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ మీ దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.


# ప్రాణం పోయే వరకు రోడ్డు వెయ్యరా...





**అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప వ్యవస్థలో మార్పులు జరగలేదని. పల్లెలోని ప్రజలు బాగుపడలేదని, సంవత్సరం కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడేసిన గొంగడి అక్కడే ఉందని, కొన్ని సంవత్సరాలు గడుస్తున్న రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ,తలకొండపల్లి మరియు కడ్తాల్ రోడ్డుకు మోక్షం కలగడం లేదని ఉప్పల ఉప్పల వెంకటేష్ ఆరోపించారు.ఈ రోడ్డు మార్గంలో రాజకీయ నాయకులు ఎంపీలు ఎమ్మెల్యేలు రాకపోకలు చేస్తారని రోజుకు కొన్ని వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతున్న ప్రస్తుత రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న వారు మరియు అధికారులు గానీ ఈ అడవి మార్గంలో ఉన్నటువంటి రోడ్డుని పూర్తి చేయాలని సోయి గాని,రోడ్డు వేయాలనే చిత్తశుద్ధిగాని లేదని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆరోపించారు, ఎన్నోసార్లు రోడ్డు సమస్యగా ఉందని ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యమని, తక్షణమే తలకొండపల్లి నుండి కడ్తాల్ వెళ్లే మార్గంలోని అడవి రోడ్డుని బీటీ రోడ్డు వేసి పెండింగ్ లోనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మార్గం మధ్యలో కృంగి ఉన్న రోడ్డును మరియు గుంతలు పడ్డ కల్వర్టు చూపిస్తూ ప్రభుత్వం తక్షణం స్పందించి రోడ్డు పనులు చేయాలని ఉప్పల వెంకటేష్ డిమాండ్ చేశారు.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి



మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు సర్వేనెంబర్ 439 భూమిలో భూ బకాసారులు పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కబ్జాదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములు ఆక్రములకు గురవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ ప్రభుత్వ భూమిని రక్షించి ప్రజావసరాలకు వినియోగించాలని పాత పాలమూరు వాసులు కోరారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తునట్లుగా వ్యవహరిస్తున్నారని వారు వాపోయారు.ఈ ప్రభుత్వ భూమిని రక్షించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తాము అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాలమూరు వాసులు నరసింహ, నాగరాజు,యాదయ్య,గంగాధర్, శ్రీనివాసులు,వెంకటయ్య,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చింతకుంట మండలంలో కదం తొక్కిన రైతన్నలు



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఈ వానాకాలం సీజన్ కు రైతు బందు లేదు అని మూడు రోజుల క్రితం ప్రకటించిన తుమ్మల నాగేశ్వర్ రావు గారి మాటల కు నిరసనగా మొన్న పర్దిపూర్ గ్రామం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిష్టి బొమ్మను శవయాత్ర గా ఊరేగింపు గా చేయడం జరిగింది. శవ యాత్ర ను చేసిన పర్దిపూర్ గ్రామ రైతులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు 25 మంది పై అరాచకంగా కేసులు పెట్టడం జరిగింది.దానికి నిరసనగా ఈ రోజు మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ %డ% రైతుల తరుపున నిరసన తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# యువతి మిస్సింగ్



**గంభీరావుపేటఅక్టోబర్ 24 మనవార్త ప్రతినిధి** యువతి మిస్సింగ్ ఫోటోలో కనబడుతున్న అమ్మాయి పేరు జక్కుల సుమలత , %఑/శీ%జక్కుల రాజు వయసు 34 సంవత్సరాలు కులం మాల గ్రామం దేశాయిపేట తేదీ 22-10- 2024 రోజున రోజున సమయం ఉదయం 11 గంటలకి గంభీరావుపేట గ్రామంలోని %ాదీ×% బ్యాంక్ వెళ్తున్నాను చెప్పి మరలా ఇంటికి తిరిగి రాలేదు ఆచూకీ తెలిసిన వారు గంభీరావుపేట ఎస్సై %జీ% శివకుమార్ గారికి తెలుపగలరు

# నర్మాల లో రెండు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట అక్టోబర్ 24 మండల నర్మల ,మన వార్త ప్రతినిధి** గ్రామానికి చెందిన ఉప్పుల గంగవ్వకు పదివేల రూపాయలు మరియు చిన్న నర్సావ్వకు పదివేల రూపాయలు, మండల అధ్యక్షుల యండి హమీద్ ఆధ్వర్యంలో భాగంగా నర్మాల గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు ఉపాధ్యక్షులు రాగుల మహేందర్ జిల్లా నాయకులు తిరుపతి గౌడ్ సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఇ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల పట్ల ప్రత్యేక చొరవ చూపెడుతుందని వారన్నారు, గత ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని రెండు లక్షల కే పరిమితం చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వచ్చిన తర్వాత రెండు నుంచి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు అండదండగా నిలిచింది, బుడుగు బలహీన వర్గాల సేవా కార్యక్రమాలకు గ్రామాల అభివృద్ధి సంక్షేమాలకు సహకరిస్తున్న మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఉద్యమ నేత కెకె మహేందర్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గెరుగంటి రాజనర్సు,పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, సీనియర్ నాయకులు చింతల రవి రాజబోయిన లచ్చయ్య గోపాల్ రాజూలు రాజశేఖర్ సిహెచ్ మల్లయ్య చంద్రం లింగం నాగయ్య సత్యం రాజు డి బాలకిషన్ డి నరసయ్య దేవరాజం మహేష్ మరాటి రాజశేఖర్ బి కిషన్ స్వామి బుచ్చయ్య రాములు సిహెచ్ బాలయ్య మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై సమావేశం..



**వేములవాడ, అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో సచివాలయంలోని వారి చాంబర్ లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ భేటి,వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు సాగు నీటి ప్రాజెక్టుల పనుల పురోగతి పై ఈ సమావేశంలో చర్చించారు,శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ టూ ఫేస్ వన్ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా మర్రిపల్లి రిజర్వాయర్,కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనుల్లో వేగవంతం చేయాలని సూచించారు,ఇటీవల బడ్జెట్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 325 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు,రుద్రంగి నాగారం చెరువు కాల్వపై రైతుల సౌకర్యార్థం బ్రిడ్జిల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని,కొనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువును రిజర్వాయర్ గా మార్చే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు,స్టేజ్ టూ ఫేస్ టూ లో భాగంగా కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి ఎడమ కాల్వలకు సంబంధించి భూ సేకరణ వెంటనే చేపట్టి కాలువ పనులను ప్రారంభించవలసిందిగా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు,మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎగువ మానేరు ప్యాకేజ్ 9 పనుల్లో వేగవంతం చేయాలని,మల్కపేట రిజర్వాయర్ లో రైతులకు సరిపడా నీటిని నింపాలని పేర్కొన్నారు,అధికారులు ఎప్పటికప్పుడు సాగునీటి ప్రాజెక్టులను సందర్శించి పనుల్లో పురోగతిని తెలుసుకోవాలని సూచించారు..కాగా త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా వేములవాడ నియోజకవర్గం లోని పలు ప్రాజెక్టులను సందర్శిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థిని చికిత్స కోసం ఎల్వోసి మంజూరు..



**- చికిత్స కోసం సామాజికవేత్త సబ్బని వెంకట్ కృషి...**

**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** ప్రముఖ సామాజికవేత్త, జెన్ ప్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఏ మానస అనారోగ్యంతో బాధపడుతుండగా విషయాన్ని తెలుసుకున్న సబ్బని వెంకట్. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆమె చికిత్స నిమిత్తం రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. మానస తండ్రి గతంలోనే మృతి చెందారు. అత్యంత నిరుపేద అయిన మానస బాసర ట్రిపుల్ ఐటీ లో నాలుగో సంవత్సరం చదువుతోంది. గత కొద్ది కాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతోంది. దయనీయ స్థితిలో ఉన్న మానస కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంకట్ చలించి వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసి మంజూరు అయ్యేందుకు కృషి చేశారు. ప్రస్తుతం మానస హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మానస చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించి, తన అనుచరుల ద్వారా మానసకు అందించారు. సబ్బని వెంకట్ ను పలువురు అభినందిస్తున్నారు. అలాగే మానస అనారోగ్యం నుండి త్వరలోనే కోరుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# కల్వకుర్తి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం..




**-ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం...**


**అక్టోబర్ 24 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 2024 - 25 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ మీట్ హట్టహసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం హాజరై స్పోర్ట్స్ మీట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలలో శరీరక దృఢత్వం, మానసిక వికాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీలకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19 జట్లు పాల్గొన్నాయని, గురువారం నుండి శనివారం వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ వెంకటరెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారి అలీ , ప్రిన్సిపల్ నాగమణి, బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, మాజీ ప్రిన్సిపల్ కేశవులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడి తలాలు పగులగొట్టి దొంగలించిన నిందితుల అరెస్ట్



**గజ్వేల్ అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గుడి తలలూ పగులగొట్టి హుండీ లో గల డబ్బులు మరియు గుడిలో గల బంగారు వెండి ఆభరణాలను దొంగలించిన నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుంది. గజ్వేల్ ఎసిపి ఆఫీస్ కార్యాలయంలో ఎసిపి పురుషోత్తం రెడ్డి మీడియా సమావేశం నిర్వహించిరు ఈ సందర్భంగా కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ ,ముష్నంపెంట గౌడ్ సర్వ గౌడ్ గ్రామం మంగోల్ అతను మంగోల్ గ్రామ శివారు లో గల ఎల్లమ్మ గుడి లో ప్రతి రోజు పూజలు చేస్తాడు 09-నాడు ఉదయం 7:00 గంటలకు ఎల్లమ్మ గుడికి పూజ చేయడానికి వెళ్ళగా రాత్రి సమయం లో ఎల్లమ్మ గుడి లోకి వెళ్లి గుడి గేట్ తాళం పగుల గొట్టి లోపలి వెళ్లి హుండీ తాళం పగుల గొట్టి అందులో గల డబ్బులను , అమ్మవారి బంగారు ముక్కుపుడక మరియు అమ్మవారి వెండి నుదుట బొట్టు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకునిపోయినారని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది సదుల్లా మంగోల్ గ్రామా శివారులో గల ఎల్లమ్మ గుడి లోకి వెళ్లి గుడి గేట్ తాళం పగుల గొట్టి లోపలి వెళ్లి హుండీ తాళం పగుల గొట్టి అందులో గల డబ్బులను దొంగిలించిచుకొనిఅక్కడే అమ్మవారి బంగారు ముక్కుపుడక మరియు అమ్మవారి వెండి నుదుట బొట్టు కనపడగా వాటిని కూడా దొంగిలించుకొని పారిపోయినము అని అన్నారు ఇదే సంవత్సరం జూన్ నెలలో పర్వతం నర్సింలుమరియు నూనె ఏ పర్వతం సంపత్ ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై రాత్రి సమయంలో విఠలాపూర్ గ్రామంలోచిన్నకోడూర్ మండలంలో ఒక ఇంటి ఆవరణంలో మంచం పై పడుకున్న ఆడమనిషి మెడలో పుస్తెలతాడును తెంపుకొని పారిపోయినారు.కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుంది. చాకచక్యంగా పట్టుకుని 6 కేసులను చేదించుటలో సిపి ,సిద్ధిపేట డాక్టర్ ,అనురాధ అడిషనల్ డిసిపి ,సిద్దిపేట గైడెన్స్ తో మరియుఏసీపీ గజ్వేల్ పర్యవెక్షనలో,తొగుట సిఐ, ఆదేశానుసారం,కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, , కానిస్టేబుళ్లు రమేష్, ను ఏసీపి అభినందించి రివార్డ్ గురించి సిపి డాక్టర్ బి అనురాధ ప్రపోజల్ పంపిస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్, సీఐ ,ముత్యం రాజు, తొగుట సిఐ, లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పాల్గొన్నారు

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనానికి రెండవ స్లాబ్ కు పూజ కార్యక్రమం



**వేములవాడ అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ%శీ% లో పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురు వారం రోజు రెండవ స్లాబ్ కు పూజ కార్యక్రమం నిర్వహించారు. మున్నూరు కాపు సత్రం వెనుక, స్థానిక మహారాజ ఫంక్షన్ హాల్ దగ్గర దాదాపు 8 గుంటల విస్తీర్ణం లో అత్యంత అద్భుతం గా నిర్మిస్తున్న ఈ భవనానికి ఈ రోజు రెండవ స్లాబ్ దాదాపు 6500 పిట్లు వేయడం జరిగింది అని పట్టణ ప్రముఖులు విచ్చేసి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పట్టణ ఆర్య వైశ్య సంఘం తాజా మాజీ అధ్యక్షులు రేణికింది అశోక్ ఒక ప్రకటన లో తెలిపారు. పట్టణం నుండే కాకుండా జిల్లా నలు మూలల నుండి దాతలు స్పందించి విరాళాలు ఇస్తున్నారని, పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్మించే భవనం తెలంగాణా లో నే ప్రాముఖ్యత సంత రించుకుంటుందని అయన అన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు బుస్సా దశరథం, పట్టణ మహాసభ అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు, భవన నిర్మాణ కమిటీ నాయకులు, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ కట్కూరి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి నగుబోతు రవి, చేపూరి రవీందర్, చేపూరి గణేష్, కొమురవెల్లి శ్రీకాంత్, చీకోటి రమేష్, నరాల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, దైతా కుమార్, తాటికొండ పవన్, తమ్మిశెట్టి అశోక్, కట్కామ్ సత్యనారాయణ, మొటూరు శ్రీనివాస్, కిషన్, గుండా అశోక్, బొమ్మ శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, జిల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.